నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 14. 2024 | www.navatelangana.com

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

నవతెలంగాణ-నవాబ్ పేట



మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కొనగంటి బాలయ్యకు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కల స్వైరవిహారం చేసి ఆ యజమాని బాలయ్యకు నష్టం కలిగించాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కుటుంబ జీవనం అంతా గొర్రెల పెంపకం ద్వారా వచ్చే ఆదాయంతో ఇల్లు కుటుంబ పోషణ ఆధారపడి ఉంటామని ఇలా తన గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేయడం వల్ల తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. భారీ నష్టం జరిగిందన్నారు.తనను ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు.దాదాపు యాభై గొర్రెలకు పైగా మూకుమ్మడిగా కుక్కలు దాడిచేశాయని అన్నారు.అందులో కొన్ని ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని కొన్ని చనిపోయాయని తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-గండీడ్





యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాలలో సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ అధ్యక్షుడిగా గంటా శ్రీనివాస్ బాలుర ఉన్నత పాఠశాలగండీడ్, ప్రధాన కార్యదర్శిగాపగిడ్యాల్ బోరు కృష్ణయ్య ప్రాథమిక పాఠశాల చిన్నవార్వాల్ ఉపాధ్యక్షులుగాసుజాత,టి.శ్రీనివాసులు కోశాధికారిగా జనార్దన్, కార్యదర్శులు ఎ.గోవిందు,లావుడ్యా సేవియా ,శ్రీవాణి,సత్యయ్యతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణం చేశారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు ఎస్.వెంకటయ్య, ఉపాధ్యక్షులు సాయన్న లాలయ్య,గోపాల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులందజేత

నవతెలంగాణ నవాబ్ పేట



నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని 68 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, శాధీముభారక్ చెక్కులను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే తమ ప్రభుత్వ ఎజెండా అని అవినీతికి తావులేకుండా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తహ శీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ బద్రు నాయక్, సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ,డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి ,సూపరింటెండెంట్ గాయత్రి గిర్దావార్ లు కిరణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, నవాబ్ పేట మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం, ముదిరాజ్ ,డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి భూపాల్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్, నీల్య నాయక్ కోట్ల రాజేష్ శ్రీహరి, కొల్లి నర్సింహులు, బంక వెంకటయ్య ,బంక ఆంజనేయులు, చిర్ప సత్యం నీలకంఠ, హమీద్ ,మహేక్ మైనోద్దీన్, ఖాజా మైనోద్దీన్ శంకర్ నాయక్ గోపాల్ యాదవ్, బొవళ్ల రాజశేఖర్ భాస్కర్ నాయక్ హన్మసాని పల్లి రవి, అమ్మపూర్ నర్సింహులు ,జగన్మోహన్ రెడ్డి ,రమేష్ గౌడ్, రాము ,ఆనంద్ మణికంఠ, చందు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు : ఎంపీడీవో

నవ తెలంగాణ - మిడ్జిల్



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. జిల్లా అధికా రుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని 20 గ్రామాల్లో ఇంది రమ్మ ఇల్లు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కలిసి 151 ఇండ్లు పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ యాప్ లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జగదీష్, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేయాలి



నవతెలంగాణ మహమ్మదాబాద్

సోమవారం జూలపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు.నంచర్ల గేట్ నుండి జూలపల్లి వరకు సోమవారం జూలపల్లి నుండి నంచర్ల గేట్ వరకు పాదయాత్ర అనే కరపత్రం శుక్రవారం జూలపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జూలపల్లి గ్రామానికీ వెళ్లే బీటీ రోడ్డు 15 సంవత్సరాల క్రింద వేసిన బీటి రోడ్డు గజానికొ గొయ్యిలా మారాయన్నారు.. గుతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది, రాత్రి వేళలో ఎక్కడ గుంత ఉందో... ఏ పక్కన గుయ్యిందో తెలియక వాహనదారులు ప్రమా దాలకు గురవుతున్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే108 అంబులెన్స్ ఫోన్ చేస్తే గ్రామానికి రోడ్డు బాగా లేకపోవడంతో గ్రామానికి రావడానికి విముఖత చూపిస్తున్నారు తెలిపారు.సోమవారం జరిగే పాదయాత్ర గ్రామం నుంచి ప్రతి ఒక్కరూ హాజరై పాదయాత్ర విజయవంతం చేయాలనాన్రు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీ లో శుక్రవారం ఎంబి కాన్ఫరెన్స్ బోర్డు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఎంబీడీఓ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీసి సెక్రెటరీ రెవరెండ్ జికే రూపస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడ్యుకేషన్ చైర్మన్ రెవరెండ్ ఎంఆర్ సుందర్ పాల్ మాట్లాడుతూ. .క్రీస్తు మార్గం, సత్యం, జీవం ఆయన ద్వారానే సర్వ మానవాళికి నిత్య జీవము కలుగుతుందని వివరించారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి శాంతి సోపానాలు అని అన్నారు. అనంతరం ఎంబి కాన్ఫరెన్స్ ముఖ్య నాయకులు విద్యార్థులతో..కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్ ఎ.రూపస్ , ఎబినేజర్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.డేవిడ్, ట్రెజరర్ ఏ.టైటస్ రాజేందర్, ఎంబీడీవో సెక్రెటరీ ఎస్ శేఖర్, బోర్డు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ మారాడోనా మోజస్ ,కె.షడ్రెక్ , ,పాస్టర్ అదాం , యెబినేజర్, అలెగ్జాండర్, దాసరి సుందర్, జోసెఫ్,,దాసరి ప్రభాకర్ , సురేష్ కాలేజ్ స్టాఫ్, విద్యార్థులు కాన్ఫరెన్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ప్రభుత్వాస్పత్రికి మంజూరు చేయాలి

నవతెలంగాణ జడ్చర్ల

నియోజకవర్గానికి 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి జడ్చర్ల మున్సిపల్ యూనియన్ నాయకులు అన్నారు. మున్సిపల్ యూనియన్ కమిటీ.జడ్చర్ల నియోజకవర్గానికి 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి వినపత్రం ఇచ్చారు.డిస్పెన్సరీ హాస్పిటల్ అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. డిస్పెన్సరీ ని బాదేపల్లి లో ఉన్నటువంటి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు మార్చగలరని కోరుతూ వినతి పత్రము ఎమ్మెల్యేకి అందజేశామన్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ డిస్పెన్సర్ హాస్పిటల్ ను బాదేపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు మార్చుటకు ఆలోచించి, సాధ్యసాధ్యాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయుటకు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవాలని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే (2) మున్సిపల్ కార్మికులందరికీ 26,000/రూపాయలు కనీసం వేతనము అమలు చేయాలని,, కార్మికుల కు కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేయాలని, ఎమ్మెల్యే గారిని కలిసి మెమోరాండం ఇచ్చారు. కార్యక్ర మంలో జడ్చర్ల మున్సిపల్ యూనియన్ నాయకులు ఆకులవెంకటేష్, ఎండి కరీం, మహేష్, వెంకటయ్య చంద్రమౌళి నర్సింలు, పాల్గొన్నారు.



నత్త నడకన ఫ్లైఓవర్ పనులు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు.
- ఉపాధి కూలిపోయిన చిరు వ్యాపారులు.
- పడిపోయిన వ్యాపారం



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు నత్త నడకన జరగటంతో ఇటు వ్యాపారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముందుకు సాగని ఫ్లైఓవర్ పనులు జాతీయ రహదారి 44వ రహదారిపై తరచూ బస్టాండ్ కూడలి వద్ద ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా నేషనల్ హైవే ఆ అథారిటీ నిర్మాణ సంస్థ , ప్రజా ప్రతినిధుల ఆదేశాలనుసారం ఇటీవల ఫ్లైఓవర్ పనులను ప్రారంభించారు. హిల్ పార్కు నుంచి రెడ్డి కారానా వరకు వన్ సైడ్ రహదారిని తొలిచారు. దారులు మూసి వేశారు. దీంతో ప్రయాణికులు వాహనదారులు బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటడానికి కిలోమీటర్ పైగా వెళ్లి రావలసిన పరిస్థితి నెలకొన్నదని ప్రయాణికులు తెలిపారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో చిరు



వ్యాపారస్తులు తమ వ్యాపారాలను కోల్పోయి ఫైనాన్స్‌లు బ్యాంకు అప్పులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక చిరు వ్యాపారాలు తెలిపారు. రోడ్డు దాటడానికి ద్విచక్ర వాహనదారుల సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారు. శరవేగంతో పనులు పూర్తి చేస్తే బాగుంటుందని స్థానిక వ్యాపారులు ప్రయాణికులు తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని భారీ వాహనాలకు స్పీడ్ తగ్గించడానికి భారీ గేట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

పడిపోయిన వ్యాపారం :బాధితులు

జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్లైఓవర్ కారణంగా వ్యాపారం పడిపోయిందని వ్యాపారస్తులు తెలిపారు. బాలానగర్ మండల పరిధిలో 37 గ్రామపంచాయతీలు ఉండగా వ్యాపారం కోసం షాద్‌నగర్ ,జడ్చర్ల, మహబూబ్ నగర్ ప్రయా ణికులు వెళ్లి వస్తుం టారు. ఫ్లైఓవర్ కార ణంగా వ్యాపారులు అనేక ఇబ్బం దులు పడు తున్నారు.



మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం :ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ హన్వాడ మండలానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ మహిళల యొక్క ఆశీర్వాదం తోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిందని, అందుకే మహిళల సంక్షేమానికి అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఒక కోటి ముప్పై ఒక్క లక్ష ప్రయాణాలను మా ఆడబిడ్డలు చేశారని అన్నారు. అంతే కాకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరున మన నియోజకవర్గానికి సుమారు 17 వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, అధికారులే మీ ఇంటికి వచ్చి సమాచారం సేకరించి, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారి జాబితా చేస్తారని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు పేరుతో దగా చేసిందని ఆయన ఆరోపించారు.ఎవరైనా అధికారులు కానీ మా కార్యకర్తలకు , నాయకులకు కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వరాదని, ఆయన సూచించారు. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే మా కార్యాలయంలో తెలియ జేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, వెంకటాద్రి, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, బొట్టు శ్రీను, యాదిరెడ్డి, వేపూరు రఘు, నవనీత, నర్సింహులు, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, గోనే శ్రీనివాస్, అబ్దుల్ హక్, మహ్మద్ కలీం, తెలుగు గూడెం ఆంజనేయులు,యాదన్న యాదవ్, కేశవులు పాల్గొన్నారు..

మూడోవార్డు లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలు సేకరణ

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డులో శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాల ను స్వయంగా ఇంటింటికి తిరిగి వివరాలు సేకరికంచారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కౌన్సిలర్ దేశవాళీ సతీష్ కుమార్ కాంగ్రెస్ నాయకుడు బొక్క రాఘవేందర్ వార్డు ఆఫీసర్ లు లబ్ధిదారుల ఎంపికలు ఎలాంటి అవకతవకలు లేకుండా నిజాయితీగా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మూడవ వార్డులో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యే విధంగా చూస్తామని బొక్క రాఘవేందర్ అన్నారు. శుక్రవారం సరస్వతి నగర్ రాజీవ్ నగర్ కాలనీలలో లబ్ధిదారుల వివరాలను సేకరించి నమోదు చేశారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలన

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పాత పాలమూరు ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయిం చారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుం బాల వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎంత మంది వివరాలను సేక రించారు. వివరాలను సేకరిస్తూ ఆన్‌లైన్‌లో యాప్ లో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు గృహ నిర్మాణ డి.ఈ.విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేజీబీవీ కాంటాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా 4 రోజుల కాలం పాటు టీటీడీ కళ్యాణ మండపం ముందు చేస్తున్న సమ్మె కు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కస్తూర్బా పాఠశాల, కళాశాల కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేయడం వల్ల నాలుగు రోజుల కాలం పాటు విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి మనకు కనిపిస్తుందన్నారు. ప్రతి కేజీబీవీకి సీసీ కెమెరాలు, మరియు మౌలికమైన వసతులు అదే విధంగా ప్రహరీ గోడలు, ప్రతి కేజీబీవీ కళాశాల హాస్టల్ లో ల్యాబ్లు ,విద్యార్థులకు చలికాలం దుప్పట్లు, సరఫరా చేయాలని తెలిపారు.లేకపోతే కస్తూర్బా గాంధీ విద్యార్థులకు చదువు దూరం కావడంతో విద్యార్థులను బైటికి తీసుకొచ్చి ఆందోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్ ఉపాధ్యక్షుడు నందు, నాయకులు రమేష్, వెంకటేష్ ,బన్నీ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు మాత్రమే కేటాయించాలి.

నవతెలంగాణ నవాబ్ పేట..

ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని కాకర్ల పహాడ్ గ్రామంలో లబ్దిదారుల స్థలాలను శుక్రవారం కాకర్ల పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని హౌసింగ్ డిప్యూటీ ఈఈ నర్సింహులు ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత సిబ్బంది తదితరులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ముస్తాబైన వేదిక ప్రాంగణం



నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యూటీఎంఎఫ్ మహబూబ్నగర్ జిల్లా శాఖ మహాసభలు డిసెంబర్ 14న శనివారం జడ్చర్ల పట్టణంలోని మండల పరిషత్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభల విజయవంతానికి పట్టణంలో బ్యానర్లు తోరణాలు వేదిక ప్రాంగణంలో ఫ్లెక్సీలు తోరణాలు తో అలంకరించి ముస్తాబ్ చేయడం పూర్తయింది.ఈ మహాసభలకు లిస్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ,ప్రముఖ విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు.టీఎస్ యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి కే రవి కుమార్ పర్యవేక్షించారు. ఏర్పాట్లను అభినందించారు. ఏర్పాట్లను జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మన్యం, వెంకటయ్య, కృష్ణ, నరేష్, మల్లస్వామి,లక్ష్మయ్య, నాగయ్య, హనుమప్ప తదితరులు ఉన్నారు.



పాడి రైతులకు ప్రభుత్వం ప్రాధాన్యత

- జిల్లా వెటర్నరీ అధికారి మధుసూదన్



నవ తెలంగాణ- మిడ్జిల్

పాడి రైతులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పశువులు గొర్లు రోగాల బారిన పడిన ప్రభుత్వం ఉచితంగా గోపాల మిత్రుల ద్వారా వైద్యం అందిస్తుందని పాలమూరు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మసి గుండ్ల పల్లి లో పశువులకు ఉచితంగా 96 పశువులకు గర్భకోష వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మసిగుండ్లపల్లి లో రోజుకు 1300 లీటర్లు ప్రతిరోజు ఉత్పత్తి జరుగుతుందని ఆయన చెప్పారు. పశువులకు కృత్రిమ గర్భధారణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మసుగుల్లపల్లి గ్రామ విజయ డైరీ అధ్యక్షులు అధ్యక్షులు వెంకటయ్య, ఏడిజగదీశ్వరి, మిడ్జిల్ పశు వైద్యాధికారి డాక్టర్ శివరాజ్, డాక్టర్ రాంప్రసాద్, ఆషారాణి, నరేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్, రవి,యాదయ్య,సాగర్,సత్యం,యాదగిరి,మల్లేష్,వేణు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం

నవతెలంగాణ- జడ్చర్ల

పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జడ్చర్ల కేంద్రంలోని గంజిలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత వైస్ చైర్మన్ సారిక, వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ , బ్యాంకు డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల చిత్రాల బహూకరణ..



నవతెలంగాణ రాజాపూర్

తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను గ్రామపంచాయతీకి బహుకరించి గొప్ప మనసు చాటుకున్నారు. రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోలేపల్లి నరేష్. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలని తన దృష్టికి వచ్చింది.శుక్రవారం జన్మదినం సందర్భంగా.. ప్రస్తుత సీఎం, మాజీ సీఎం, ప్రస్తుత ప్రధాని చిత్రపటాలతో పాటు తెలంగాణ తల్లి, పలువురు స్వతంత్ర సమరయోధుల దాదాపు 30 చిత్రపటాలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు అందజేయడంతో గ్రామ పెద్దలు, యువకులు పోలేపల్లి నరేష్ ను అభినందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

విద్యార్థుల కృషిని అభినంధనలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ విజయే ందిర బోయి అన్నారు .జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలను నిశితంగా పరిశీలించడంతోపాటు ప్రయోగాల ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలకు చక్కని విద్యార్థులు చూపించగలిగారని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తనను అమితంగా ఆకర్షించాయని పరిసరాల్లో ఉత్పన్నమయ్యే పలు సమస్యలకు నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారాన్ని చూపించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సైన్స్ అధికారి శ్రీనివాసులు, సీఎంఓ బాలు యాదవ్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, విద్యాశాఖ పర్యవేక్షకులు శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

నవతెలంగాణ - మదనాపురం



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని తహశీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మదనాపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తరగతి గదులలో, డార్మేటరి రూమ్ లలో ఏర్పా ట్లను మంచిగా ఉండేలా చూడా లన్నారు. మెనూ ప్రకారంగా బోజన వసతులను నాణ్యతవంతంగా అంద జేయాలని సూచించారు. చదువులలో, ఆటలలో విద్యార్థులు మంచి పలితాలు తీసుకువచ్చి మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పరమేశ్వర్, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెవాసుల సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -ఆత్మకూరు



అమరచింత పట్టణంలోని దుంపాయి కుంటలో గత కొన్ని ఏళ్ళ నుండి నుండి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. డి జబ్బార్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలో గుడిసెల స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వాలు వారి నా పాలకులు మారిన గుసవాసుల సమస్య పరిష్కారం కావడంలేదని వారు పేర్కొన్నారు. గతంలో పట్టాలు కూడా ఇచ్చారు, కానీ పొజిషన్ చూపించలేదు కావున ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాల్ రెడ్డి, జి ఎస్ గోపి ,ఎస్ రాజు, అజయ్, అనంతమ్మ ,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఈగ సంజీవరెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణా రాష్ట్ర ఒలియంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఈగ సంజీవరెడ్డి, సాగార దంపతులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పెబ్బేరు మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈ రంగారెడ్డి, మాస్టర్ మైండ్ హై స్కూల్ కారస్పాండెంట్ ఈ లావణ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎమ్డి ముస్తక్, దామోదర్ తదితరులు కలిసి ఈగ సంజీవారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి సన్మానించారు.

నూతన గృహ ప్రవేశంలో మాజీ మంత్రి ...



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని విలేఖరుల కాలనీలో గృహప్రవేశం చేసిన మోహనాచారి సత్యవార్త విలేఖరి గృహప్రవేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే విలేకర్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ డెవలప్మెంట్ కూడా తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో పాటు భోజనం చేశారు. అలాగే కౌన్సిలర్ పార్వతిమహేందర్ షాప్ ఓపెనింగ్ లో పాల్గొని షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. .అలాగే గురుస్వాములు ఎల్లయ్య బాలవర్ధన్ లు ఆదివారం పడిపూజ కార్యక్రమానికి రావాలని వారు కోరారు. ఆయన వెంట మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మెన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, ఎల్లయ్య పార్వతి, ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ విశ్వరూపం శంకర్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ ,సహదేవుడుమధు, సత్యంమూర్తి, శివ శంకర్ గౌడ్, కొండల్ అఖిల్ పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తెవాలి



నవతెలంగాణ పెబ్బేరు

టీడీపీకి పూర్వ వైభవం తెవాలని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు సీతారాం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలో సూగూరు గ్రామ పంచాయతీ, కొత్త సూగూరు గ్రామ పంచాయతీల్లో తెలంగాణ టీడీపీ సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా వాకిటి బాలరాజు మాట్లాడుతూ...ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షలు,సహజ మరణానికి పదివేల రూపాయల భీమా సౌకర్యాలు తెలంగాణలో టీడీపీ పార్టీ కల్పిస్తుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించారు. తెలుగు వారి ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామరావు స్థాపించిన పార్టీకి పూర్వ వైభవం వస్తుందనే గట్టి నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకోవడం శుభ పరిణామన్నారు.

టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ రాములుకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు జన్మదిన సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారు వనపర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, ఆవుల శ్రీనివాసులు లతీఫ్ ఆటో యూనియన్ నాయకులు కొత్తగొల్ల శంకర్ యాదవ్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు దస్తగిరి నాయుడు, డి బాలరాజు ఉన్నారు.

17న క్రిస్మస్ వేడుకల విందు కార్యక్రమం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తరవున నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు విందు కార్యక్రమము నిర్వాణకు వనపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల గ్రామాలలోని క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు వనపర్తి ఆర్డిఓ ఆఫీస్ నందు ఈనెల 17 మధ్యాహ్నం 3 గంటలకు హాజరుకావాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డి సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ఐ జగన్మోహన్‌కు సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల.



చిన్నంబావి మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్సై జగన్మోహన్ ను శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగారి శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల యువ నాయకులు నాయకులు పరశురాముడు శివ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బర్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

కాంగ్రెస్ పభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బర్, వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీశైలం నిర్వాసితులకు జీవో నెంబర్ 98 ప్రకారం 4000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగాలు ఇవ్వాలని ప్రతినిధుల బృందం డిమాండ్ చేశారు. గణసముద్రంలో ముంపుకు గురైన భూములకు, అట్టి భూముల రైతులకు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గతంలో పేదలకు స్థలాలకు పట్టాలు ప్రభుత్వం ఇచ్చిందని వనపర్తిలో 685 మందికి పట్టాలిచ్చి స్థలాలు చూపలేదని వారికి వెంటనే స్థలాలు చూపించాలని, అమరచింతలో 1997లో పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపునందున గత రెండున్నర సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు.



ఆత్మకూరు, పెబ్బేరు, కంచిరావు పల్లెల లో ప్రభుత్వం పట్టాలిచ్చి స్థలాలు చూపలేదని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, వనపర్తి లో రోడ్ల విస్తరణలో ఇల్లు ,షాపులు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ,మెడికల్ కాలేజీకి రైతుల భూములను తీసుకున్నారని భూములు కోల్పోయిన రైతులకు కొంత భూమి కేటాయించారు. వారికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తామని ఇవ్వలేదని, 100 కుటుంబాలకు ఎన్ఓసి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. వనపర్తి పట్టణము గ్రామీణ ప్రాంతము పెద్ద మండలం గా ఉన్నది కాబట్టి వనపర్తి టౌన్ అర్బన్ మండలం గా, గ్రామీణ మండలం గా రెండు మండలాలుగా విడగొట్టాలని కోరడం జరిగిందని రేమద్దుల పాఠశాలను తిరిగి పునరుద్ధ రించాలని , సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్ వరకు భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి శ్రీశైలం నిర్వాసితులకు త్వరలోనే ఉద్యోగాలు ఇస్తామని, ఘణసముద్రం ముంపుకు గురైన భూములకు వీలైనంత త్వరగా నష్టపరిహారం అందజేస్తామని, భూములు కోల్పోయిన వారికి, న్యాయం జరిగే విధంగా చేస్తామని ఇల్లు షాపులు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తామని, రేమోద్దుల పాఠశాలను ఇప్పుడు ఉన్నటువంటి నిధులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా పని ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇంకా పలు డిమాండ్ల ను ఆయన ముందు ఉంచామని, అందుకు ఆయన పరిశీలిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ లక్ష్మి జి ఎస్ గోపి, ఎం రాజు ,తదితరులు ఉన్నారు.

గ్రూప్ 2 అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

డిసెంబర్ 15 16 ఆదివారం సోమవారం నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షల కు అభ్యర్థులు నిర్ణిత సమయానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి 12 గంటల 30 వరకు మధ్యాహ్నం మూడు గంటల నుండి 5:30 వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు అభ్యర్థులను నిర్ణీత సమయం కంటే అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలకి అనుమతి ఉండదని ఆయన అన్నారు. సమయానికి చేరుకునేలా ఒకరోజు ముందే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలని విద్యార్థులు ఈ విషయాన్ని అర్థం చేసుకుని పాటించాలని ఆయన కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల లో ఏదో ఒక కార్డు ఒరిజినల్



గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జిరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని ఆయన అన్నారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్ ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే విధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోనికి తీసుకురావడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. సెల్‌ఫోన్ లు , ఎలక్ట్రానిక్ పరికరాలు, పెజర్స్ టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్సు, పరీక్ష ప్యాడ్, నోట్ బుక్స్, విడివిడి పేపర్లు, ఆభరణాలు ,మంగళసూత్రం గాజులు తప్ప, హ్యాండ్ బ్యాగులు, పౌచులు తీసుకొని రావద్దని వాటిని ఎట్టి పరిస్థితుల్లనూ అనుమతించేది లేదని ఆయన అన్నారు. డౌన్లోడ్ చేసుకున్నటువంటి హాల్ టికెట్ సరిగ్గా కనిపించకపోయినా, బ్లర్ గా ఉన్నట్లయితే వారు 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటీలతో వెబ్సైట్లో పెట్టిన ప్రొఫార్మాలు అండర్ టేకింగ్ లెటర్ పై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకొని రావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు స్క్రైబ్ అర్హత కలిగిన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ చీఫ్ సూపర్డెంట్ కు చూపించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

శ్రీశైలం ముంపు బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటా

నవతెలంగాణ వనపర్తి రూరల్

శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని రాష్ట్ర నాయకులు బి ధారాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం ముంపు బాధితులకు జరుగుతున్న అన్యాయంపై ఆయన స్పందిస్తూ కె దాగోజీరావు తండ్రి వెంకోజీరావు కొంతమంది బాధితులు హైకోర్టులో రీట్ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు వారికి 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోర్టు ఆర్డర్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇరిగేషన్ శాఖలో, లస్కర్, హెల్పర్లుగా 1878 పోస్టుల భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అట్టి పోస్టులలో 50 శాతం పోస్టులు తప్పనిసరిగా ముంపు బాధితులకు ఇవ్వాలని కోర్టు ఆర్డర్ కాపీని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ముంపు బాధితులతో కలిసి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీనికిగాను కలెక్టర్ సుముకథ వ్యక్తం చేసినట్లు అని తెలిపారు. 1986లో వచ్చినటువంటి 98 జీవో, 2014లో వచ్చిన 68 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఎక్కువ శాతం మందికి ఇవ్వకపోవడంతో వారు నాయకుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారని న్యాయ పోరాటం ద్వారానే న్యాయం జరుగుతుందని బాధితులకి నచ్చజెప్పి రీట్ పిటిషన్ వేయించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ముంపు బాధితులకు ప్రతి ఇంటికి 20 లక్షల ప్యాకేజీ ఇస్తూ 2013 ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

పిన్నంచర్లలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



నవతెలంగాణ -ఆత్మకూర్

మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతో గతంలో మంజూరైన సి.సి రోడ్లను పిన్నించర్ల గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన సీసీ రోడ్లు మంజుర చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి అనే ఉద్దేశంతో అన్ని గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.పరమేష్ మండల అధ్యక్షులు, రహమతుల్లా,సీనియర్ నాయకులు, తులసి రాజు యాదవ్ యువజన నాయకులు,నల్గొండ శ్రీనివాసులు,గణేష్ ముదిరాజ్, మచ్చేందర్ గౌడ్, మనీవర్ధన్ రెడ్డి, హుజూరు రాములు, విజయలక్ష్మి, కుర్వా రామచంద్రి, కురువ సత్తన్న, కాజన్న కురువ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



నవతెలంగాణ ఆత్మకూరు

ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే శుక్రవారం ఏడో వార్డులో మున్సిపల్ కమిషనర్ శశిధర్ సూచన మేరకు సర్వే కొనసాగుతున్నది. ఈ సందర్భంగా ఇంట్లో లేని వారికి గుర్తించడం వారిని గుర్తించడం వాటిని గుర్తించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి బాల గోవిందు, కంప్యూటర్ ఆపరేటర్ సోహెల్, బిల్ కలెక్టర్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోల్పోతామని రోడ్డుపై ఆందోళనలు

- రోడ్డు విస్తరణ బాధితులతో బహిరంగ చర్చకు సిద్ధమా
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ పెబ్బేరు

అధికారం కోల్పోయారు తొందరలో పాలకవర్గం పదవీకాలం కూడా ముగుస్తున్నందున ఉనికిని కాపాడుకునేందుకే రోడ్డుపై టిఆర్ఎస్ ఆందోళన చేసిందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడాన్ని స్వాగతిస్తున్నాం అలాగే అభివృద్ధికి ఎప్పుడూ తాము వ్యతిరేకం కాదు అన్నారు. కానీ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఎలాంటి భరోసా ఇవ్వకుండా పోలీసులతో బలవంతంగా తొలగించారు. అయినా 90 శాతం కు పైగా ఇల్లు తొలగించిన మిగిలిన 10శాతం ఎందుకు తొలగించలేక పోయారని మున్సిపల్ పాలకవర్గాన్ని ప్రశ్నించారు. తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే ఇండ్లను తొలగిస్తామని రోడ్డుపై బైఠాయించిన బాధితులకు పై కేసులు చేయించారని అన్నారు. ఎక్కువ శాతం లబ్ధిదారులు ఇంటి స్థలాలు కావాలని కోరుతున్నారని వారికి స్థలాలు చూపించకుండా ఇండ్లను తొలగించడంతో బాధితులు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. నిధులు ఉన్నాయి పనులు చేయడం లేదని అంటున్నారు కరెంటు పోల్స్ సిఫ్టింగ్ కోసం 10 లక్షలు మున్సిపాలిటీ కేటాయించాలని కలెక్టర్ సూచించిన నిధులు కేటాయించని మీరు అబద్దాలు మాట్లాడుతున్నారు అని అన్నారు. డ్రైనేజీ కోసం మంజూరైన నిధులు ప్రభుత్వం మారినప్పుడు వెనక్కి వెళ్ళగా ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ నిధులను మంజూరు చేయించి గత కాంట్రాక్టర్ కే పనులు అప్పగించారు అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే బాధితులతో సమావేశమై వారి సూచన మేరకు స్థలాలు ఇచ్చేందుకు అంగీకరించారని అన్నారు. పోల్స్ షిఫ్టింగ్ కోసం ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని, తొందరలోనే పోల్స్ సిట్టింగ్ చేసి మిగిలిపోయిన ఇండ్లను కూడా లబ్ధిదారులతో తొలగించేందుకు ఎమ్మెల్యే మాట్లాడాలని వారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నిత్యం అభివృద్ధిపై దృష్టి సారించి నిజాయితీగా పని చేస్తున్న ఎమ్మెల్యే పై నిందలు వేయడం మానుకోవాలి అన్నారు. రోడ్డు పనులు నిలిచిపోవడానికి కారణం ఎవరో బాధితుల సమక్షంలో చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ప్రభుత్వంతో మాట్లాడి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని అలాంటివారు రోడ్డుపై ఆందోళన చేయడం సరైనది కాదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కౌన్సిలర్ ఎల్ల స్వామి, కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, షకీల్, సురేందర్ గౌడు, దయాకర్ రెడ్డి, శివ, సత్యనారాయణ రెడ్డి, గంధం రాజశేఖర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే సీపీఐ (ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగే సభలకు మొదటి రోజు సీపీఐ(ఎం) పొలిటిబ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్ హాజరుకానున్నారని తెలిపారు. భారీ ర్యాలీ అనంతరం పార్టీ జెండా విష్కరణ ఉంటుందని అతర్వాత బహిరంగ సభ ఉంటుందన్నారు. భవిష్యతు కార్యాచరణను జిల్లా మహాసభల అనంతరం అమలు చేస్తామన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని జిల్లాలో రైలు మార్గం కాగితం, సున్నం సిమెంటు పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. దళితులు, గిరిజనులు, వృత్తి దారుల సమస్యలపై పోరాటాలు ఉంటాయని అన్నారు. ఫారెస్టు భూములకు పట్టాలు, చెంచు పెంటల తరలింపు ఆపాలని ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారం చేయడ కోసం ఉద్యమాలు చేస్తామని ఆయన పిలుపు ఇచ్చారు.

క్రీడాకారులకు విరాళం అందజేత

నవతెలంగాణ పెబ్బేరు

ఇటీవల గ్రామ స్థాయి నుండి మండల పరిధి వరకు మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చురుకుగా ఆడి ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచినవారికి ప్రశంస పత్రాలు ఇచ్చి జిల్లా స్థాయి సీఎం కప్ ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు డ్రెస్ కోడ్ (ఏకరూప దుస్తులు) ఉంటే బాగుంటుంది అనే అభిప్రాయానికి వచ్చిన శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు అట్టి ఖర్చులు ముందుకు వచ్చి భరించ వలసిందిగా మండల క్రీడాలా కమిటీ కాంగ్రెస్ నాయకుల కు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు మండల కాంగ్రెస్ నాయకులు మండల క్రీడలా కమిటీ సభ్యులు రవినారాయణ, కాంప్లెక్స్ హెడమాస్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాజు ను కలిసి అట్టి డ్రెస్ కోడ్ (ఏకరూప దుస్తువులు) కావలసిన ఖర్చుల నిమిత్తం వనపర్తి నియోజకవర్గం తూడి మేఘా రెడ్డి తరపున మేఘన్న బలగం శ్రీరంగాపురం మండలం పేరున రూ. 20వేలు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్, వెంకటాపూర్ యూత్ నాయకులు విజేయ్ కుమార్ తో కలిసి అందజేశారు. కార్యక్రమంను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు క్రీడల పట్ల ఆశక్తి పెంపొందించి, జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారులను



తయారు చేయడం కోసం ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రవినారాయణ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాజు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల మీరు చూపించిన బాధ్యత, అలాగే ప్రేమతో మీరు అందించిన చేయూత చాలా గొప్పది అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందు సేవించి

యువకుడు మృతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జావేద్(20) అనే యువ కుడు క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జవేద్ గురు వారం రాత్రి కుటుంబ సభ్యులు మందలించడంతో ఉదయం వ్యవసాయ పొలంలో క్రిమి సంహారక మందు సేవించి పడి ఉన్నాడు. దారిన వెళ్లేవారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారి కోసం ఇందిరమ్మ కమిటీలో అధ్యక్షుడు సంఘనమోని లక్ష్మయ్య, కమిటీ సభ్యులు కూర రాముడు, రాగుల శ్రీనివాసరెడ్డి, బ్యాగరి అలివేల, ఎండి.ఫర్జానా బేగంతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగ శేషయ్య శుక్రవారం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు సేకరించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలం ముఖ్య నాయకులు దండు నరసింహ, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ శశికళ శివశంకర్, పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, పెద్దకొత్తపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కస్ రెడ్డి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవగారి లక్ష్మయ్య, తగిలి బాలస్వామి, బాలపీరు, యువ నాయకులు బెట్టరీ నాగరాజు, బ్యాగరి మల్లేష్, ఉప్పరి శంకర్ ఉన్నారు.

నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ సభ్యులుగా.. మహమ్మద్ నసీర్, రాట్లావత్ వాల్య నాయక్



నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నసీర్, వాల్య నాయక్ మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నియమించినందుకు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచకుల్ల రాజేశ్ రెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సేవ చేసి పార్టీకి, ప్రభుత్వానికి తమకు పదవి అందించిన వారికి మంచిపేరు తీసుకోస్తామాన్నారు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పగిడాల శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో పెబ్బేటి లక్ష్మి, నరసింహ ఆహ్వానం మేరకు శుక్రవారం వారి కుమారుడు పెబ్బేటి కల్యాణి, శివ కూతురు వైష్ణశ్రీ మొదటి జన్మదిన వేడుకల్లో తాలూకా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు మాజీ ఎంపీటీసీ కేతేపల్లి, గడ్డికోపుల ఎల్లయ్య పెద్దకొత్తపల్లి మండల మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు, సంగనమని ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి, చెంది వెంకటస్వామి మాజీ సర్పంచ్, బాలనారాయణ, మల్లేష్, ఈశ్వర్, పరమేష్, రామకృష్ణ, స్వాములు పాల్గొన్నారు.

శివాలయానికి విరాళం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించే శివాలయ నిర్మాణానికి కొల్లాపూర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస చారి వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రూ.10వేలు విరాళంగా అందించారు. అనంతరం శ్రీనివాస చారి మాట్లాడుతూ ఆలయానికి ఎటువంటి సహాయ సహకారం కావాలన్నా చేస్తామన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రజక సంఘం నాయకులు



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని గొరిట గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు శుక్రవారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరపాగా రాజు, మిద్దె ఆంజనేయులు, సత్యనారాయణ, శ్రీనివాసులు, రామకృష్ణ, బాబు వున్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట బాలయ్య పేరిట మంజూరైన రూ.60 వేల, కనుక హిమబిందు సాగరిక పేరిట మంజూరైన రూ.60వేల సీఎం సహాయనిధి చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, గ్రామస్తులు అంజనేయులు, అనిల్ కుమార్, నెంటా శ్రీను, దశరథం, మల్లయ్య, మదవులు పాల్గొన్నారు.

పాటల పల్లకిలో పాల్గొన్న మండల కళాకారులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పాటల పల్లకిలో.. 32గంటల దగా పడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమంలో గురువారం, శుక్రవారం హైదరాబాదు పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 33 జిల్లాల కళాకారులు హాజరై కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం నిర్నాల కిషోర్, చక్రాల రఘు, అనువజు వెంకన్న, దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారని మండల కళాకారుడు తుపాకుల వెంకటేష్ తెలిపారు.కార్యక్రమంలో కళాకారులు కాటిపాక నరసింహ, జూట శంకర్, గడ్డం యాదగిరి, విజయలక్ష్మి, శివాని, జ్యోతి, బాలస్వామిలున్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు నందిని ఎంపిక



తిమ్మాజిపేట : రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు యూపీఎస్ రాళ్లచెరువు తండా పాఠశాల విద్యార్థిని ఎస్.నందిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుధీర్ తెలిపారు. జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఇన్‌స్పైర్ మాణిక్ అవార్డ్స్‌లో యూపీఎస్ రాళ్లచెరువు తాండ పాఠశాల విద్యార్థిని యస్. నందిని తయారు చేసిన మల్టీ పర్పస్ డిస్పెన్సర్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ అనే ప్రాజెక్ట్ జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్ ప్రశంసా పత్రం అందజేసి గైడ్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, డానింగ్టన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుధీర్‌ను అభినందించారు. అలాగే మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ శెట్టి పాఠశాల సిబ్బందిని అభినందించారు.

'సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కిడిగుండం గ్రామంలో మహాసభల పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ శని, ఆదివారాల్లో అచ్చంపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మూడవ మహాసభలులో గత మూడేళ్ల పాటు చేసిన పోరాటాలను సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలను రూపొందించనున్నారనీ అన్నారు. ఈ ప్రాంతంలో ఫారెస్ట్ భూముల సాధన కోసం, గిరిజన ఆదివాసుల కోసం అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఈ మహాసభలో ఈ ప్రాంత సమస్యలపైన చర్చించనున్నట్లు వారన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పొలిటి బ్యూరో సభ్యులు బివీ. రాఘవులు, ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు హాజరవుతున్నారనీ అన్నారు. ఈ మహాసభలలో ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలపీరు, బాలు నాయక్, శివకుమార్, గోపాల్, గోవిందు, వెంకటస్వామి, బాలు, బాలయ్య, చెన్నయ్య, ఈశ్వరమ్మ అలివేల, పరమేష్, రాముడు పాల్గొన్నారు.

పాలెం అగ్రికల్చర్ వ్యవసాయ కళాశాలలో వజ్రోత్సవాలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కళాశాలలో వజ్రోత్సవాలు వ్యవసాయ పరిశోధన పాలిటెక్నికల్ కళాశాల కృషి విజ్ఞాన కేంద్రం 5, ఏరువాక కేంద్రాలు 3 కలిపి జరుపుకున్నారు. దీనిలో భాగంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్, కలెక్టర్ బి.సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్ ఎం.వెంకటయ్య ఏడీఆర్ ఆర్ఏఆర్ఎస్ పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం 1964 నుంచి 2024 వరకు వ్యవసాయంపై అభివృద్ధిని వివరించారు. డాక్టర్ ఎస్.వాణిశ్రీ ప్రధాన శాస్త్రవేత్త నూనె గింజల ఈ పరిశోధన స్థానం నుంచి విడుదలైన కొత్త వంగడాల గురించి వివరించారు. డాక్టర్ బి.పుష్పవతి ఏడీ అగ్రికల్చర్ కాలేజీ కళాశాలలో విద్యార్థుల ప్రతిభను, అధ్యాపక బృందం గురించి దక్షిణ తెలంగాణ మండలంలోని వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలలో, విద్యార్థుల ప్రతిభ గురించి వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కేవీకే కంపసాగర్ దక్షిణ మధ్య తెలంగాణ ఏరువక కేంద్రాలు 3, 5 యొక్క విస్తరణలో భాగంగా వాటి పాత్ర వివరించారు. కలెక్టర్ నాగర్‌కర్నూల్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను సందర్శించడం వల్ల వ్యవసాయం గురించి చాలా విషయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు అనేకమంది ఏఈఓలు, ఏడీలు, ఏడీఏలు, పలు రకాల ఉద్యోగులలో స్థిరపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు.అదేవిధంగా ఆర్ఏ, ఆర్ఎస్ ద్వారా కొత్త వంగడాలను విత్తనాలను రైతులకు అందించిన ఘనత ఈ కళాశాలదే అని తెలిపారు. అదేవిధంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ జి.చిన్నారెడ్డి వజ్రోత్సవ వేడుకల్లో సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉత్తమ రైతులకు సన్మానం చేశారు. కార్యక్రమానికి పూర్వ ఏడీఆర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ టీవీకే సింగ్, డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ జోష్న, బోర్డ్ మెంబర్ డాక్టర్ సిహెచ్.సురేందర్, రాజు, ఏరువాక కో-ఆర్డినేటర్ మహబూబ్‌నగర్ డాక్టర్ సిహెచ్.భరత్, భూషణ్, యాదాద్రి భువనగిరి కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిత, తాండూరు ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, కేవీకే పాలెం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు, విద్యార్థులు, బోధనేతల సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా శాఖ పథకాలతో అనేక లాభాలు

- డివిజన్ పర్యవేక్షణ అధికారి భూమన్న
- ప్రజలందరికి పథకాలు అందేలా చూడాలి



నవతెలంగాణ-తెలకపల్లి

తపాలా శాఖలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని తమ కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించాలని తపాల శాఖ వనపర్తి డివిజన్ పర్యవేక్షణాధికారి భూమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో బీపీఎంలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ చిన్న మొత్తాల పొదుపుతో తమ కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసాను అందించే విధంగా పోస్టల్ రికరింగ్ డిపాజిట్లు, బాలికల కోసం సుకన్య సమృద్ధి పథకం, పీపీఎఫ్ సీనియర్ సిటిజన్ సేవింగ్ ఖాతా, తదితర పథకాలతో పాటు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని వారు తెలిపారు. వీటితో పాటు ప్రమాద బీమా పథకాలు కూడా ప్రస్తుతం తపాలా శాఖలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. సంవత్సరానికి కేవలం 520 రూపాయలతో 10 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని, అదేవిధంగా కేవలం 2200 రూపాయలకు 15 లక్షల ఆరోగ్య బీమా పాలసీ కూడా అందుబాటులో ఉందని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం నేటి వరకు వనపర్తి డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా పాలసీలు ప్రీమియం అత్యధికంగా చేసిన గౌరెడ్డిపల్లి బీపీఎం జిలకర శంకరయ్యను, తెలకపల్లి సబ్ ఆఫీసు పరిధిలో అత్యధికంగా సేవింగ్ ఖాతాలను చేర్పించిన రాకొండ బీపీఎం ఇందిరలను తపాలా సూపరెంటెండెంట్ భూమన్న, నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ అధికారి సృజన నాయక్ వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఓలు మహమూద్ ఖాన్, జగన్, సబ్ పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్, తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజం కుటుంబంలో రాలిన ధ్రువతార

- అనారోగ్యంతో శ్రీరాములు కన్నుమూత
- విషాదంలో కుటుంబ సభ్యులు
- కుటుంబ సభ్యులను ఆదుకోవాలి
- జర్నలిస్టు నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి మండల కేంద్రంలో జర్నలిజంలో కీలక పాత్ర పోషించిన మెట్రో ఈవినింగ్ నియోజకవర్గ విలేఖరి శ్రీరాములు(46) శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడు శ్రీరాములు మొదట పీసీ సెంటర్ కల్వకుర్తిలో పనిచేశారు. ఆ తర్వాత నవ తెలంగాణ పత్రికలో వివిధ స్థాయిలలో పనిచేశారు. చివరగా మెట్రో ఈవినింగ్ దినపత్రికలో నియోజకవర్గ రిపోర్టర్‌గా కొనసాగుతున్నారు.ఏడాది క్రితం శ్రీరాములు పసరికల వ్యాధితో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకొని స్థిరమైన జీవితం గడపాలనుకున్న సమయంలో ఆరోగ్యం మరోసారి వికటించింది. గురువారం అనారోగ్యాల బారిన పడిన శ్రీరాములను హైదరాబాదు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. కల్వకుర్తి నుంచి ఆయన మృతదేహాన్ని అదే మండలానికి చెందిన వాచూరు గ్రామానికి తరలించారు. మృదు స్వభావి జర్నలిజంలో నిష్కల్మషంగా పనిచేసి తన చిత్తశుద్ధిని చాటే వారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసిన శ్రీరాములు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల సాగుభూమి భార్యకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పిల్లలను ప్రభుత్వమే ఉచితంగా చదివించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వాస్త కమిటీ సభ్యులు ఏ. పరిపూర్ణం, బిజేయూ నాయకులు, మెట్రో ఈవినింగ్ స్టాఫ్ రిపోర్టర్ వెంకటస్వామి, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్యం తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎంపీడీఓ లక్ష్మీదేవి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

క్రీడలతో మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం సీఎం కప్ క్రీడలకు ఆమెతో పాటు తాసిల్దార్ రామకృష్ణయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. వాలీబాల్‌లో తిమ్మాజీపేట ప్రథమ, ద్వితీయ స్థానాలలో కోడిపర్తి కబడ్డీలో గొరిట ప్రథమ చేగుంట ద్వితీయ స్థానాలలో నిలిచారు. అలాగే ఖోఖోలో తిమ్మాజీపేట ప్రథమ స్థానంలో నిలువగా పోరెడ్డిపల్లి ద్వితీయ స్థానంలో నిలిచారు. క్రీడల నిర్వహణకు చిలుక సురేందర్ రెడ్డి రూ.40 వేలు ఆర్థిక సాయం చేశారు.

ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు అధికారులు కాంగ్రెస్ నాయకులు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, వివేక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముబారక్, భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, బెన్నీ తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మెండే కొండల్ తల్లి మెండే లక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. లక్ష్మమ్మ కుటుంబాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పెద్దపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మెండే బాలయ్య, మెండే శ్రీను, నాగుల శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ ఆర్థికసాయం..

లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ ఉడతల భాస్కర్ రావు స్థానిక నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందించారు.

తుమ్మోజు లక్ష్మీదేవమ్మకు ఘన నివాళి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం మొల్ల చింతల పల్లి గ్రామానికి చెందిన తుమ్మోజు మోహనాచారి తల్లి తుమ్మోజు లక్ష్మీదేవ మ్మ గత వారంలో అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం వారి అమ్మగారి దశదినకర్మలో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఉడుత రామస్వామి యాదవ్, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, జగదీష్ గౌడ్, కార్తీక్ పాల్గొన్నారు.

బైకు బోల్తా వ్యక్తి మృతి.. • కేసు నమోదు

తెలకపల్లి : ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాలు ప్రకారం హైదరాబాదులోని బడంగ్ పేటకు చెందిన ముగ్గురు స్నేహితులు గురువారం రాత్రి తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన చింతకుంట్ల ఆంజనేయులు తమ్ముని పుట్టిన రోజు వేడుకలకు తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన చింత కుంట్ల ఆంజనేయులు, క్యాసనపల్లి ప్రభుదేవా, బడంగ్ పేటకు చెందిన అఖిల్ అనే ముగ్గురు స్నేహితులు (టీజీ 09 ఏ 4032) టీఆర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టుకు ఢీకొని బోల్తాపడగా ద్విచక్ర వాహనం నడుపుతున్న ప్రభుదేవా (18) అక్కడికక్కడే మృతి చెందగా, ఆంజనేయులు, గోరిగ అఖిల్‌లకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి చిన్న గురువయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



నేడు ఎమ్మెల్యే పర్యటన

బిజినేపల్లి : మండల పరిధిలోని సాయిన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన అభ య ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి ఉదయం 11గంటలకు స్థానిక ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరవుతారని, అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు మండలంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన నూతన డైట్ ప్లాన్‌ను ప్రారంభించి అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానలపై ఉద్యమిస్తాం

- పాలమూరు-రంగారెడ్డి పనలు వేగవంతం చేయాలి
- కొల్లాపూర్ రాజవారి భూములు పేదలకు పంచాలి
- జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేయాలి
- నాగర్‌కర్నూల్ సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా కార్యదర్శి వర్ధం పర్వతాలు నవతెలంగాణతో ముఖాముఖీ



ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాం. మునుముందు మత చాందస వాదానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి. కొల్లాపూర్ రాజవారి ఆదిత్య లక్ష్మణ్‌రావు భూములను పేదలకు పంచాలి. జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేసేదాక పోరాటాలు కొనసాగిస్తామని సీపీఎం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.
నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : గత జిల్లా మహాసభల నుంచి ఇప్పటి వరకు మీరు ఏలాంటి ఉద్యమాలు చేపట్టారు?

వర్ధం : సీపీఐ(ఎం) జిల్లా మహాసభల తర్వాత పేరుక పోయిన ప్రజా సమస్యల పరిష్కారం పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టాం. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆవాసాలు లేని వారు 59,435 మంది ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు13,960, ఇండ్లకు 50,232 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి డబల్ బెడ్‌రూములు అందజేయాలి.

నవ : సాగు భూములు లేని వారికోసం ప్రభుత్వ భూములపై మీరు ఎటువంటి ఉద్యమాలు చేశారు?

వర్ధం : సాగు భూములు లేని పేదలను గుర్తించాం. ముఖ్యంగా ప్రభుత్వ భూములను గుర్తించి వారికి అందించేందుకు అనేక ఉద్యమాలు చేశాం. ముఖ్యంగా కొల్లాపూర్ ఆదిత్యా లక్ష్మన్‌రావుకు చెందిన 2500 ఎకరాల భూములను పేదలు, చెంచులు, గిరిజనులకు పంచాలని కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి చేశాం. కోడేరు మండలం ఎత్తం, పెంట్లవెల్లి, వంగూరు, డిండి, చింతపల్లి, కొండారెడ్డిపల్లి, బల్మూరు మండలాల పరిధిలో ఇండ్లు లేని పేదలకు జాగలు ఇవ్వాలని ఉద్యమాలు చేశాం. కల్వకుర్తి అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల పరిధిలో డబల్‌బెడ్ రూములు ఆక్రమణ చేసి పేదలకు అందేలా చేశాం. పోరాటాల ఫలితంగా కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో రెండు పడకల గదులు పంపిణీ చేశారు.

నవ : సామాజిక ఉద్యమాలు ఎటువంటివి చేశారు?

వర్ధం : జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేసినా వారికి సీపీఐ(ఎం) అండగా ఉండి న్యాయం కోసం పోరాటాలు చేశాం.ఆదీవాసీ గిరిజనులకు మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ.. అధికారులకు మెమోరాండం ఇచ్చాం. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న చెంచుల పంటల తరలింపు ఆపాలని కాంపెయిన్ ఏర్పాటు చేశాం. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల కోసం పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేశాం. ఉపాధి పని ప్రదేశంలో మౌళిక వసతులయిన నీళ్లు, నీడ, ఆరోగ్య పరిరక్షణ కిట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేశాం. రైతులు, మహిళలు, దళితుల కోసం సామాజిక చైతన్య యాత్రలను చేపట్టాం. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంటు ఇవ్వాలని, నిరుద్యోగులకు భృతి కల్పించాలని కోరుతున్నాం. ఎత్తం, పెంట్లవెల్లి ప్రాంతాలలో ఇండ్ల స్థలాల కోసం పోరాటం తారాస్థాయి వరకు తీసుకెల్లాం. ఎత్తం ఇండ్ల స్థలాల విషయంలో విజయం సాధించాం. మార్కెట్‌లో ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని చేసిన పోరాటంలో విజయం సాధించాం.

నవ : ఇంకా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించారు?

వర్ధం : ప్రయివేటు ఆస్పత్రి దోపిడీకీ వ్యతిరేకంగా నిఖిత సూసైడ్ చేసుకున్న ఘటనను నిరసిస్తూ ఆందోళన, విష ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల సమస్యల పట్ల ప్రియాంక్ ఆస్పత్రి నిర్వాకం వల్ల చనిపోయిన బాధితుల కుటుంబాలకు అండగా ఆందోళన, ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన వారికి పరిహారం, మతం, కులం తదితర అనేక సామాజిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాం.

నవ : నేడు జరిగే జిల్లా మహాసభలలో ఎటువంటి తీర్మాణాలు చేయబోతున్నారు?

వర్ధం : జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ముఖ్యంగా రైల్వే మార్గం ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి పెంచాలని కోరబోతున్నాం. జిల్లాలో కాగితం, గ్రానైట్, నాపరా తితో సిమెంటు, సున్నం పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, పీజీ సెంటర్‌లను ఏర్పాటు చేయాలి. దళితులు, గిరిజనులు, వృత్తి దారుల సమస్య లపై పోరాటాలు చేయాల్సి ఉంది. సాగు చేసుకుంటున్న ఫారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలి. చెంచు పెంటల తరలింపు ఆపాలి. ఆవాసాలలో మౌళికవస తులు ఏర్పాటు చేయాలి. ఉపాధి కూలీలు సమస్యలు పరిష్కారం చేయాలి. విద్యా ర్థులకు ఫీజు రియంబర్సుమెంటు, స్కాలర్ షిప్పులు మంజూరు కోసం ఉద్యమాలు చేయాలి. అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలి. డబల్ బెడ్ రూములు అందరికీ ఇవ్వాలి. కొల్లాపూర్‌కు మామిడి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. జిల్లా కేంద్రంతో పాటు కల్వకుర్తిలో ఇఎస్ఐ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే పిలుపు ఏమిటి?

వర్ధం : ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలు చేసే వామపక్ష పార్టీలను ఆదరించాలి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే ఉద్యమాలకు చేయూత ఇవ్వాలి. పోరాడితే పోయేదేమి లేదు.. బానిస సంకెళ్లుతప్ప అన్న మార్క్సిస్టు మేధావుల ఆలోచనలో మనం ఉద్యమాలు చేస్తున్న సీపీఐ(ఎం)కు ఎల్లవేళలా అండదండలు ఇవ్వాలని కోరుతున్నాం.

గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో డిసెంబర్ 15, 16 తేదీలలో జరిగే టి జి పి ఎస్ సి గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ 163 భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) యాక్ట్ - 2023 (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో మొత్తం -13 గ్రూప్ - 2 పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల వద్ద 15న ఉదయం 6 నుంచి 16వ తేది సాయంత్రం 6 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు 5 గురికి మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిస రాల లోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి వేయాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్ష సమ యంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు



నవతెలంగాణ - మక్తల్

శనివారం అంగరంగ వైభవంగా మక్తల్ పట్టణం లోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. 13-12-24 నుంచి 19-12-24 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడును, మహారాష్ట్ర, కర్ణాటక, తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. భక్తుల సౌకర్యార్థం ఎవరికి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఎప్పటి కప్పుడు ఏర్పాట్లపై సంబంధితశాఖ అధికారులతో మాట్లాడడం , దాసంగం సమర్పించే భక్తుల సౌకర్యార్థం కొరకై ప్రత్యేకంగా స్థలాలను ఏర్పాటు చేయించి మంచినీటి వసతులను ఏర్పాటు చేయడం, పూర్ణం రుబ్బే గ్రైండర్‌కు ప్రత్యేకంగా భక్తులకు ఏర్పాట్లను చేయించడం జరుగుతుంది. మరి ముఖ్యంగా శాంతి భద్రతలకు విగాథం కలగకుండా అంజన్న బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకునేటట్లు సీసీ కెమెరాలతో పోలీస్‌శాఖ వారు భద్రత ఏర్పాట్లను చూసే విధంగా ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వడం, గత వారం రోజుల నుంచి మున్సి పల్ శాఖ వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడి పరిసర ప్రాంతాలు శానిటైజేషన్ చేయించడం , తలనీలాలు సమర్పించే భక్తులు సౌకర్యార్థం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేస్తూ స్నానాలకు అనుగుణంగా పైపుల నుంచి ట్యాబ్‌ల ద్వారా నీరు వచ్చేటట్టు ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఎప్పుడు లేని విధంగా మక్తల్ మున్సిపల్ టౌన్ ప్రధాన రహదారి కూడలిలో స్వామివారి స్వాగత తోర ణాలను ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు.తాగునీటి ఇబ్బందులు లేకుండా భక్తులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించేందుకు ఏర్పాటు చేయించడం జరిగింది, గతంలో ఎవ్వరు చేయనటువంటి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేయడం పట్ల మక్తల్ పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవి కుమార్ , మక్తల్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ క్రీడలు

- తహసీల్దార్ చింతా రవి



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చింతా రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ గ్రౌండ్‌లో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తహసీల్దార్ చింతా రవి , ఎంపీడీవో ధనంజయ గౌడ్ , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి , ఎస్ఐ తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందన్నారు. క్రీడలతో మనసికోల్లాసం పొందుతారని, క్రీడాలు ఆరోగ్యంగా ఉండడానికి దుహదపడతా యన్నారు. క్రీడాకారులు క్రీడాలో రాణించాలన్నారు.ప్రభుత్వ ప్రోత్సాహంను క్రీడాకారులు సద్వినిగం చేసుకొని రాష్ట్ర , జాతీయ క్రీడాలో రాణించి గ్రామ , మండల స్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి ఎన్నికైన క్రీడాకారులు మండల స్థాయిలో సీఎం కప్‌లో పాల్గొన్న వారి భవిష్యత్‌లో ఉన్నత క్రీడా పోటీలకు ఎంతో తోహదాపడుతున్నాయన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులు తమ తమ ప్రతిభ నైపుణ్యాలు ప్రదర్శించి విజేతలుగా నిలవాలని సూచించారు . అనంతరం క్రీడాలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అంతకుముందు గ్రామస్థాయిలో విజేతలుగా నిలిచిన మండల స్థాయి పోటీలకు వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు , సీనియర్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్‌గౌడ్ , కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు లింగం , పీఈటీ సాయినాథ్‌లతో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ జాగరణ సమితి కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం ధర్మ జాగరణ సమితి పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని హనుమాన్‌వాడ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా గత మూడు నెలల నుంచి ధర్మజాగరణ వాహనం ఉమ్మడి పాలమూరు జిల్లాలోనీ ప్రతి గ్రామానికి తీసుకెళ్లిన ధర్మ జాగరణ కార్యకర్తలు నర్సింగరావు, సుభాష్ లకు కర్లీ నిఖిల్ గుండె నరేష్ , మరికల్ మండలం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ విభాగ్ ప్రముఖ లక్ష్మీ కాంత్ రెడ్డి , ధర్మజాగరణ పూర్తి సమయ కార్యకర్తలు దొరల కృష్ణయ్య, రఘుపతి , ధర్మ జాగరణ, మరికల్ మండల అంశకాలిన వెంకటరెడ్డి, నారాయణపేట ధర్మ జాగరణఅంశకాలిన తిరుపతి, నర్సింగ్ రావు, హన్మిరెడ్డి , మహేష్ పాల్గొన్నారు.



సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - క్రిష్ణా

సీఎం కప్ క్రీడా పోటీలను మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సా హం ఇస్తుందని, పేద విద్యార్థులు పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయులతో నిత్యం క్రీడలను నేర్చుకోవడం వలన మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయి, జిల్లా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి భవిష్యత్తును పొందవచ్చని అన్నారు. మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆటల పోటీలలో పథకాలను సాధించి దేశం గర్వ పడేలా యువతీ, యువకులు సన్మార్గంలో నడుచుకొని దేశం పేరు దేశదేశాలలో మార్మోగేలా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో తదితర ఆటల పోటీలను ప్రారం భించారు. క్రీడలలో గెలుపొందిన వారికి ప్రోత్సహకాలు ప్రభుత్వాలు అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నిజాముద్దీన్, ఉపాధ్యా యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీల అరెస్ట్ అప్రజాస్వామికం : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

ఆర్పీల అరెస్ట్ అప్రజాస్వామికం అని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామా రెడ్డి, బాల్‌రామ్, ఆర్పీ మెప్మా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్యలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్పీ (రిసోర్స్ పర్సన్స్) లకు జరుగుతున్న అన్యాయం పట్ల, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారనే అక్కసుతో శుక్రవారం తెల్లవారు జామున నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న (మెప్మా రిసోర్స్ పర్సన్స్) ఆర్పీలను పోలీసులు వారి ఇండ్లలోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని ఖండించారని ఆరోపించారు. ఇది ప్రజా స్వామ్య దేశమా రాజరికమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో దాదాపు 6 వేల మంది ఆర్పీలుగా కొనసాగుతున్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపాలిటీల్లో ఉన్న ఎస్.ఎస్.జీ, ఎస్ఎల్ఎఫ్, టివిఎఫ్ లకు బుక్ కీపింగ్, మహిళలకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి నుంచి రుణాలు ఇప్పించడం, ఆ రుణాలను సకాలంలో చెల్లించేలా చూ డడం, మహిళల అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా , సామా జికంగా ఎదగడానికి అవ గాహన కల్పిస్తూ వీధి వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా రుణాలు చెల్లించే విధంగా అవగాహన కల్పిస్తున్నారన్నారు. అంతే కాకుండా తెలంగాణకు హరిత హారం, పట్టణ ప్రగతి, తడి - పొడి చెత్త వేరు చేయడం, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేయించడం, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఫోన్ లో ఓటింగ్, ఫీడ్బ్యాక్ పనులు చేయడం మున్సిపాలిటీలోని ఓడీఎఫ్‌గా మార్చడానికి ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంతో కృషి చేస్తు న్నారని అన్నారు. అనాథ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ లాంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని అ న్నారు. ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వాలు కూడా వీరిని గుర్తించకపోగా కేవలం రూ.6 వేలు మాత్రమే వేత నం ఇస్తూ వీరి పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న జీవో నెంబర్ 60 ప్రకారం ఆర్పీలకు కనీస వేతనం చెల్లించాలని, ఉద్యో గ భద్రత కల్పించాలని , ఆర్పీలకు రూ.10 లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని ప్రతి నెల రెగ్యులర్‌గా వీఎల్ఆర్ నుంచి కాకుండా ప్రభుత్వమే వారి వ్యక్తిగత ఖాతాల ద్వారా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు. గుర్తింపు కార్డులు , రూ.10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు జీ. సుజాత,లక్ష్మి, రఘు బాయి, గౌసియా, లింగమ్మ పాల్గొన్నారు.

ఎల్లలు దాటి.. ప్రతిభను చాటి

- న్యూయార్క్ పర్యటనలో ఇండియా యువత
- టాస్క్ సీఓఓ సారథ్యంలో ప్రతిభను చాటే అవకాశం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కరువు జిల్లా పాలమూరులో పుట్టి అత్యున్నత నగరమైన న్యూయార్క్‌లో తన ప్రతిభా పాటవాలు ప్రదర్శించడం వలసల జిల్లాకే వన్నె తెచ్చింది. ఈ మధ్యనే టాస్క్ సీఓఓగా బాధ్యతలు చేపట్టిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నిరుద్యోగులకు ఉపాధి ఇచ్చే గురుతర బాధ్యతను స్వీకరించారు. ఆ దిశగానే ఆయన అడుగులు వేస్తున్నారు. యూనైటెడ్ న్యూయార్క్ నగరంలో 1ఎం1బి 8వ ఇంపాక్ట్ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించడానికి రాష్ట్రం నుంచి ఎంపికైన యువ ఆవిష్కర్తల బృందం న్యూయార్క్‌లో ప్రతిభను చాటుతున్నారు. వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఐదుగురు యువ ఆవిష్కర్తలకు దిశా నిర్దేశం చేస్తూ.. యువత బవిష్యత్ నిర్మాణంలో తన ముద్ర వేస్తున్నారు. రాష్ట్రానికి చెందిన డిపార్ట్‌మెంటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ సహ కారంతో మొదలు పెట్టిన టీ హబ్, టీ వర్క్స్ ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆయా కళాశాలల యువతను గ్రీన్ స్కిల్స్‌ను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయంగా జిల్లా ప్రజలు, మేధావులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పిల్లల సమర్థత గుర్తించి వారిని గ్లోబల్ స్టేజీ వరకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ పార్టీ నాయకులు కూడా స్కిల్ యూని వర్సిటీ గాని నిరూద్యోగుల విషయంలో గాని దృష్టి సారించలేదు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గత మూడు ఏళ్ల నుండే నైపుణ్యత, యువతపై దృష్టి పెట్టారు. అందులో బాగంగానే యువతకు నైపుణ్యత పెంచడానికి శిక్షణ ఇచ్చి వందలాది మంది నిరు ద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. మహి ళలకు శిక్షణ అందులో బాగమే . నిరూద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అందని ద్రాక్ష కాకూడదనే ఆ యన యువతకు అండగా నిలుస్తూ వచ్చారు. అయి తే... సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆలోచన విధా నా లకు తోడుగా మన సీఎం రేవంత్‌రెడ్డి తెలం గాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం, యువత ప్రతిభను వెలికి తీసే టాస్క్‌ను ఏర్పాటు చేసి సీఓఓగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నియ మిం చడం ఆయనలో దాగి ఉన్న పట్టుదల, యువతకు ఆయన ఇచ్చే తర్ఫీదు ఇవన్ని దృష్టిలో ఉంచుకొని ఆయనకు గొప్ప అవకాశం కల్పించారు. ఒక వైపు ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కంటి చూపు పరీక్షలు ఏర్పా టు చేసి వేలాది మందికి దృష్టి లోప నివారణ చర్యలు ఆయన కీర్తిని వెయ్యి రెట్లు పెంచేలా చేసి ంది. అంబులెన్సుల ద్వారా దూర అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ నగరాలకు వెళ్లేందు డబ్బులు లేని వారికి ఉచితంగానే చేరవేయడం, గ్రామాల అభివృద్ధి, దేవాలయాల నిర్మా ణం, కొత్తగా నిర్మా ణం చేయడం, అత్యంత నిరు పేదలకు ఇండ్ల మంజూరు వంటివిచేయడం ఆయనకే సాధ్యమని,ఆయన సేవలను బట్టి తెలు స్తోంది. మును ముందు ఆయన పేదలకు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన సేవలు చేయాలని పలు వురు వృద్ధులు, మహిళలు యువత, విద్యార్థులు కోరు తున్నారు.

న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి



- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప

నవతెలంగాణ - నారాయణపేట

చాలీచాలని జీతాలతో బతుకులు ఈడుస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఉద్యోగ భద్రతతో పాటు సహేతుకమైన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని - టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్ష శుక్రవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దతు తెలిపి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయినీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ కు కనీస మూల వేతనాలను అమలు చేయాలని, ఇన్సూరెన్స్ , పీఎఫ్ వంటి ప్రయోజనాలను కల్పించాలని, వీటి అమలకు కాంగ్రెస్ పార్టీ తను ఎన్నికలలో ఇచ్చిన హామీకి కట్టుబడి అమలు చేయాలని డిమాండ్ కోరారు. సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్న కేజీబీవీ ఉద్యోగులు సీఆర్పీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వేతనాలలో తేడా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఫలితాలను సాధిస్తున్నారని, వారికి ఆర్థిక చింతన లేకుండా మినిమం బేసిక్ పేను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తక్షణమే సమాన పనికి సమాన వేతనాలను అందించి ఎస్ఎస్ఏ ఉద్యోగుల శ్రమదోపిడిని అరికట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అందుకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి ఆందోళనను విరమింపజేయాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

జిల్లా ఆసుపత్రికి చికిత్స చేయాలి

- మాజీకేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సోకిన రోగాల్ని కలెక్టర్ చికిత్స చేయాలని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలో నూతన వైద్య కళాశాల ఏర్పడిందని, స్థానిక ఏరియా ఆసుపత్రిని జిల్లా జనరల్ ఆసుపత్రి గా స్థాయి పెరిగినప్పటికీ, దానికి ఉండ వలసిన రోగాలు అలాగే ఉండి పోయాయని, వాటికి కలెక్టర్ ప్రత్యేక చికిత్స చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ల పోస్టులు భర్తీ కానప్పటికీ, సీటి స్కాన్ లేకపోవడం విచా రకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యూటీ డాక్టర్లు ఉన్న అవకాశాలతో రోగు లకు చికిత్స చేయడం మరచి కేవలం రెఫర్లు చేయడం మాత్రమే నేర్చుకుంటున్నారు. దీంతో జిల్లా జనరల్ ఆస్పత్రి ఇంకా ఏరియా ఆసుపత్రికన్న తక్కువ స్థాయిలోనే వైద్య సేవలు అందిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తిలేదని పేర్కొన్నారు. ఇకనైన స్థానిక ఎమ్మెల్యే తో పాటు సంబంధిత ఉన్నతాధికార వైద్యులు, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నారాయణపేట ఆసుపత్రికి ప్రత్యేక చికిత్స చేయాలని కోరారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిధులతో వైద్య పరికరాలు వైద్య అవకాశాలు అవసరాలు కోసం నిధులు ఎన్ని వెచ్చించినప్పటికీ చిత్తశుద్ధి లేని డాక్టర్లతో రోగులు మరింత రోగాల పాలవుతూ చికిత్స సమయంలో ప్రమాదాల పాల వుతున్నట్లు పేర్కొన్నారు. కొన్ని సంఘటనలు అయితే రోగుల ప్రాణాలకే ప్రమా దాలను తెచ్చి పెట్టిన విధంగా మన చికిత్స విధానాలు ఉన్నాయని, డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను రెఫర్ చేయడమే కాకుండా రాత్రిపూట సేవలకు అందుబాటులో లేని పరిస్థితులు కల్పించారని తెలిపారు.రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు పోయి ఒళ్లుగుల్ల చేసుకుంటున్నారన్నారు. ఈ విషయాలపై స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని కోరారు.

మక్తల్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమంలో ముందుంటా

- మక్తల్ శాసనసభ్యులువాకిటి శ్రీహరి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు ఉద్యమంలో ముందుంటానని మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూ గంజ్‌లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య వక్తగా మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మక్తల్ పట్టణ, పరిసర ప్రాంతాల్లో రాజకీయంగా, ఆర్థికంగా, వ్యవసాయ వన రుల కలిగిన ప్రాంతం, 7 మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రం, రైల్వే స్టేషన్, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న కేంద్రంగా మక్తల్ ఉందని అన్నారు. ఈ మధ్యకాలంలోనే కోర్టు, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రావడం జరిగిందని, కృష్ణ మండల పరిధిలో రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం మన మక్తల్ నియోజకవర్గం లో ఉన్నాయని పేర్కొ న్నారు. సంగంబండ రిజర్వాయర్ ద్వారా నీటి వనరులు కలిగిన నియోజకవర్గం, 16 లిఫ్టులు కలిగిన ప్రాంతం మని, మునిసిపాలిటీ కేంద్ర ంగా కూడా ఉన్నదని అన్నారు. మాగనూరు మక్తల్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల ఫ్యాక్టరీలు అనేకంగా ఉన్నాయని, వ్యాపార కేంద్రంగా కూడా దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఇన్ని రకాల హర్హత కలిగిన మక్తల్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాల విభజన సందర్భంగా మక్తల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వాణి వినిపించారు. కానీ నెరవేరలేదు. అన్ని రాజకీయ పక్షాలను కలుపు కొని ఉద్యమ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.మక్తల్ రెవెన్యూ డివిజన్ సాధించకపోతే శాసనసభ్యులుగా గెలిచి కూడా లాభం లేదని అన్నారు. అఖిలపక్షం రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఏ కార్యక్రమం తీసుకున్న నేను ముందుంటానని ప్రక టించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటి ంచడానికి సుముఖంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టి కి తీసుకుపోవడానికి అఖిల పక్షాన్ని తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, బోయ రవి, సూరయ్య గౌడ్, కట్టా సురేష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశి రెడ్డి, చిన్న అనుమంతు, రాజేష్ గౌడ్, కౌన్సిలర్ అ న్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, చిట్యాల జుబెర్, బీ.ఎస్ నా యుడు, బీజేపీ నాయకులు బలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్, సబ్ డివి జన్ కార్యదర్శి భగవంతు, సీపీఐ(ఎం) నాయకులు గోవిందరాజ్, పుంజనూరు ఆంజనేయులు, బీఎస్పీ నాయకులు సురేష్, నర సింహ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూదన్ రెడ్డి,ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి రఘు ప్రసన్న బట్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీనుగరాల నాగేష్, టీఎన్జీ వోస్ నాయకులు మున్వర్ ఆలీ టీజేఏసీ నాయకులు సూర్య ప్రకాష్ టీచర్, అంబేద్కర్ సంఘము సలహా దారు పోలప్ప, టీ యూ సీ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భా స్కర్, ఏఐకేఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, రాజు, పీ వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

నవతెలంగాణ- తాడూర్

అఖిల భారత దళిత హక్కుల ఉద్యమ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ మహాసభలకు సంబం ధించి పోస్టర్‌లను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 5 6 7 తేదీలలో అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం రెండవ జాతీయ మహాసభలు హైదరాబాద్ పట్టణం ఖైరతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్లో జరగబోతున్నాయని, మొదటిరోజు ఐదో తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించ తలపెట్టినట్లు ఈ సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరికి చేరడం లేదు అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం అంబేద్కర్ ఇచ్చిన వరం అని అన్నారు. సమన్యాయం కల్పించడంలో మన ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. తరతరాలుగా అణచివేత అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడనల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్య వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖం పూరించడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలు శరవేగంగా అమలు జరుగుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను అతి చౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని, రిజర్వేషన్లు నిరుద్యోగించేస్తున్నదని, దళితులు మైనార్టీలపై దాడులు ఇది పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీ కరణ విధానాలను నిలిపివేసి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. 58 శాతం దళితులకు నేటికీ భూమి లేదు కాస్త కూసో 50 శాతం దళితులకు భూమి ఉన్న నీటి సౌకర్యం లేదు. 8 శాతం దళితులు పేదరికంలో ఉన్నార న్నారు. తీవ్రమైన పరిస్థితి అక్షరాస్యత రేటు కేవలం 66 శాతం గానే ఉందన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళితులను ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామా జిక న్యాయం కుల వివక్ష తోడ్పడతాయని, అలాంటి చర్చ మహాసభల్లో జరుగుతుందని, మేధావులు , ఉద్యో గులు, వ్యాపారస్తులు , డాక్టర్లు , విద్యాలయాల యాజ మాన్యాలు , ప్రజానీకం ఆర్థిక, హార్దిక, సహాయ , సహకా రాలు అందించి మహాసభలను జయప్రదం చేయా లని కోరారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని సహృదయంతో అందరూ సహక రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రాము, అధ్యక్షులు కొత్రబాలు,ఉపాధ్యక్షులు నాగరాజు నాయకులు బంగారయ్య ఎస్ కృష్ణ, రాములు ఆంజనేయులు వెంకటయ్య, బాలమణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



హామీలను నెరవేర్చాలి

• బీఆర్ఎస్ జిల్లా నాయకులు కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తక్షణమే తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని శృతివనం దగ్గర నాలుగో రోజు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులైజేషన్ కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య బీరెల్లి మాజీ ఎంపీటీసీ బీచుపల్లి, నాయకులు టవర్ మక్బుల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. అప్పటివరకు పే స్కేల్ కల్పించాలని, ప్రతి ఉద్యోగికి రూ.10లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ఆరోగ్య బీమా, రీ ఎంగేజ్ విధానం తొలగించాలన్నారు. ప్రభుత్వ నియామకంలో వెయిటేజ్‌ను కల్పించాలనీ, పీటీఐలకు మిగతా ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల వలే రూ. 12 నెలల జీతం ఇవ్వాలనీ, ఉద్యోగ విరమణ తర్వాత రూ. 20 లక్షల బెనిఫిట్స్ సదుపాయం కల్పించాలనీ, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డుతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వరంగల్‌లో ఏక శిలా పార్క్ దగ్గర ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దగ్గరికి వెళ్లి ఆయనే స్వయంగా చెప్పినట్లు తెలిపారు. కాఫీ తాగే సమయంలోపే మీ సమస్యలను పరిష్కరిస్తానని మోసపూరితమైన మాటలు చెప్పి గద్దె నెక్కి హామీలను విస్మరించడం దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన హామీలకు తూట్లు పొడుస్తూ దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ.. రైతు భరోసా, ఆసరా పింఛన్లు, మహిళలకు రూ.2500లు చెల్లించకుండా ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర పాలనను గాలికి వదిలి ఢిల్లీ చుట్టూ తిరగడం సిగ్గుచేటని అన్నారు. జరగబోయే అసెంబ్లీలో తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ భరతం పట్టి సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, నవోదయ సుధాకర్, తాండ్ర పాడు సుధాకర్ గౌడ్, సంఘం జనరల్ సెక్రటరీ గోపాల్, తిరుమలేష్ , జిల్లా , మండల స్థాయి, కాంప్లెక్స్ సాయి, కేజీబీవీ ఎస్ఓలు, అన్ని విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేపట్టాలి

• ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికననే పొందుపరచడం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ కూడా జనాభా ప్రాతిపదికన చేసి ఎస్సీలలో ఉన్న అన్నీ కులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ "డా. బి ఆర్ అంబేద్కర్ ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం చేకూరాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరిచారు.కానీ గత డెబ్బై ఏడు ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్లు తెలుగు నేల మీద కేవలం ఒక్క కులానికే పరిమితం అయ్యాయని అన్నారు. జనాభా శాతాన్ని మించి రిజర్వేషన్లను పొందడం వల్ల ఒక్క మాల సామాజిక వర్గమే అన్ని రంగాల్లో లబ్ది పొందిందని అన్నారు. జనాభాకు తగినట్టుగా రిజర్వేషన్లు లభించని మాదిగ, ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లలో వర్గీకరణ ఉన్నట్లుగానే ఎస్సీ రిజర్వేషన్లలో కూడా వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం జరిగిందని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చుని తీర్పు ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సిద్ధపడిన సమయంలో కొంత మంది స్వార్థపరులు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవడమే అవుతుందని, ప్రపంచంలో పక్క వాడికి న్యాయం జరగకుడదనే అక్కసుతో జరుగుతున్న ఏకైక ఉద్యమం మాలలదేనని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకొని చరిత్రలో మనువాదులుగా మాలలు మిగిలిపోవద్దని అన్నారు. ఎస్సీ వర్గీకరణను పరిష్కారం చేసుకొని తదితర సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన ఏక సభ్య కమిషన్ జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణను అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎస్సీ నాయకులు కొంకాల బీమ్మన్నా, కొమ్మువారి మస్తాన్, రాజు మాదిగ, అశోక్ మాదిగ, ఆంజినేయులు, భాస్కర్ మాదిగ, మోషన్న. కన్నా మాదిగ, జయరాజు, ఆంజినేయులు, ఎలీషా మాదిగ, చరణ్ మాదిగ, పరుశురాం, బండరి డేవిడ్, మహేష్ మాదిగ, ఏసన్న మాదిగ, జంబయ్య. తిమ్మన్నా, యేసేపు. కొళ్ల మహేష్, రాజు, శ్రీకాంత్, రంగస్వామి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన..
జిల్లా ఉపాధి కల్పనా అధికారి ప్రియాంక



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక శుక్రవారం సందర్శించారు. అందులో భాగంగా మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి సామూహిక భోజనం చేశారు. విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా చూడాలని కోరారు. డ్రాపౌట్ విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి , రమణమ్మ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని..
విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

నవ తెలంగాణ - ఐజ రూరల్



ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి చెందారు. అయిజ అంబేద్కర్ చౌక్ సమీపంలో బస్సు ఢీకొని గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. విద్యుత్ శాఖలో కాంటాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ఎందరో మనసులో మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి ఆకస్మిక మృతి చెంద డంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు.

గిరిక బండ్ల పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - ధరూర్ / గట్టు

కేటీదొడ్డి మండలంలోని మల్లాపురంలో వెలసిన సుంకులమ్మ అవ్వ, దేవమ్మ అవ్వ జాతర మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన గిరిక బండ్ల పోటీలను బాసు హనుమంతు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగిందని అన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోనేష్, శేఖర్ నాయుడు, శ్రీరాములు, తిరుమలేష్, రాజు నాయుడు, ముని మౌర్య,రాజు నాయుడు, ఎండీ. మాజ్, శివప్పా, వడ్డే తిమ్మప్ప, రవి, రాముడు, తిమ్మప్ప, తిరుమలేష్, గోవిందు, ఆంజనేయులు, నరసింహ, కామేష్, జనార్ధన్, మల్దకల్, జమ్మన్న, నరసింహులు, రాముడు, ప్రహ్లాద్ మౌలాలీ, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు , గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల..
సర్వే ప్రక్రియను నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం,సర్వే నిర్వహణపై పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,46,832 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 5,663 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్‌ను, నాలుగురు సర్వేయర్ల కు ఒక సూపర్‌వైజర్ ను నియమించినట్లు తెలిపారు. మండలానికి సంబంధించి సర్వే పర్యవేక్షించడానికి ఎంపీడీవోను నోడల్ అధికారిగా నియమించామని వివరించారు. ప్రతిరోజూ 30 దరఖాస్తులు అధికారులు పూర్తి చేయాలని, సర్వేయర్ ప్రతి రోజూ చేసిన దరఖాస్తుల సంఖ్యను గ్రామపంచాయతీ స్థాయిలో నివేదించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియను ఎంపీడీవో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే దరఖాస్తులపై ఏవైనా సందేహాలు ఉంటే, సమాచారాన్ని సేవ్ చేసి, ఆ సందేహాలు పూర్తిగా పరిష్కరించిన తర్వాత మాత్రమే దరఖాస్తును యాప్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సందేహాలు నివృత్తి చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన



ధ్రవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ వివరాలను పరిశీలించాలన్నారు. లబ్దిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబందించిన చిత్రాలను యాప్‌లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్‌పై ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం.. సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో సర్వే పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, డీ.పీ.ఓ శ్యామ్ సుందర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు, శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ధరూరు గద్వాల మండలాలలోని పీహెచ్‌సీలు, వివిధ సబ్ సెంటర్ లను సందర్శించి సమస్యలపై అధ్యయనం చేసామని అన్నారు . సర్వే సందర్భంగా ప్రధానంగా వైద్య సిబ్బంది, మందులు, వైద్య పరికరాల కొరత, కొన్ని ఆసుపత్రులకు సొంత భవనాలు లేకపోవడం, మరికొన్నింటి ఆసుపత్రుల నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేయడం, కనీస సౌకర్యాలైన ఇన్వెటర్ మంచినీరు, మరుగుదొడ్లు, ఆక్సిజన్ ప్లాంట్ ఆర్వో ప్లాంట్ లు అందుబాటులో లేకపోవడం, రోగుల సహాయకులకు విశ్రాంతి గదులు లేకపోవడం, కరెంట్ బిల్లులు పెండింగ్ లో ఉండడం, వంటి సమస్యలు ప్రధానంగా తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. జిల్లాలో ఆయుష్ ఆసుపత్రులకు సంబంధించి ప్రజలకు సమగ్రమైన అవగాహన లేకపోవడంతో ఆసుపత్రులకు వెళ్లడం లేదన్నారు. ఆయుష్ ఆసుపత్రులలో సైతం సిబ్బంది కొరత ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఆయుష్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని 300 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్ని ప్రధాన విభాగాలకు వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని, దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు వైద్యులు విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ ఇవ్వడం వల్ల ప్రజల రోగనిరోధక శక్తిపై కూడా తీవ్ర ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిధికి మించి వైద్యం చేస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యుని ప్రెస్క్రిప్షన్ లేకుండా, కనీస అర్హత లేకుండా మందులను విక్రయిస్తున్న ప్రైవేటు మెడికల్ షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి బయట డిస్ ప్లే బోర్డు (ఎంత మంది వైద్యులు అన్నారు,వారి అర్హతలు ఏమిటీ, ఏ వ్యాధికి ఎంత ఖర్చు అవుతుంది) ఏర్పాటు చేయాలని రోగ నిర్ధారణ కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రెండు మండలాలలోని తహసీల్దార్‌లకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసు పత్రుల సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరు గైన వైద్యం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, ధరూర్ మండల నాయకులు మోష, మేకల నరసింహులు, నాయకులు ఉదయ్, గంజీ పేట ఆంజనేయులు, రాము, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



జాతరలో బందోబస్తు : ఎస్పీ

నవతెలంగాణ - మల్దకల్

స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తగు బందోబస్తు చర్యలు తీసుకుంటుందని ఎస్పీ టీ. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ సందర్శించి జాతర ఏర్పాట్లపై సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు టంగుటూరి శ్రీను, టాటా బాబు, ఎస్సై లు, సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పట్వారి అరవందరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో.. ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలలోని వివాహ రిసెప్షన్ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కర్నాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా కేంద్రంలో సీనియర్ నేత డాడీ గోపాల్ రెడ్డీ నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. రాయచూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత రవి బోస్ రాజ్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని నూ హౌసింగ్ బోర్డు కాలనీలో లెక్చరర్ బండ్ల దేవేందర్ రెడ్డినూతన గృహప్రవేశానికి హాజరై సత్యానారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ, పద్మా వెంకటేశ్వర రెడ్డి, నాయకులు ,విజయ్ రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, వీరన్న గౌడ్, అంజి సాగర్, రాజు, మహిళా నాయకురాలు రాధా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ..
ఫార్మసీ రిటైల్ స్టోర్‌లలో ఉపాధి అవకాశాలు

• జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ఎం.ప్రియాంక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ ధరూర్

ధరూర్ - హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని అపోలో ఫార్మసీ స్టోర్లలో పనిచేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ఎం.ప్రియాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న ధరూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 40 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఫార్మసిస్టుగా పనిచేయుటకు డీ/బీ/ఎం - ఫార్మసీతో పాటు పీసీఐ సర్టిఫికెట్ 18 నుంచి 35 సంవ త్సరాల వయస్సు కలిగిన పురుష ,మహిళా అభ్యర్థులు అర్హులని అన్నారు. నెలసరి జీతం రూ. 18,300- 25,000 సీటీసీపీఎం ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్‌గా పని చేసేందుకు పదవ తరగతి ఇంటర్, డిగ్రీతో పాటు రెండు సంవత్సరాల మెడికల్ స్టోర్ అనుభవం , 20 - 35 సంవత్సరాల వయ స్సు గల పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని అన్నారు. వీరికి జీతం రూ. 14600 - 20000/-సీటీసీపీఎం ప్రయోజనాలు ఉంటాయన్నారు. అప్రెం టీస్‌కు పదవ తరగతి ఇంటర్ డిగ్రీ, ఫ్రెషర్స్ అర్హత కలిగి వయస్సు 19-26 సం.పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని జీతం రూ.11000/- ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారు విద్యకు సంబంధించిన జిరాక్స్ కాపీలు, అనుభవం సర్టిఫికెట్, 5 ఫోటోలు తీసుకొని ఈ నెల 17న (మంగళ వారం) మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యాలయం ధరూర్‌లో ఉదయం 11గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు. మిగితా వివరాలకు 7207917714, 998996788, 9177962210 నెంబర్లను సంప్రది ంచాలని కోరారు.

కళాకారులను ఆదుకునేందుకు..
శ్రీగిరిశాచల యోగేశ్వర కళాకారుల సమితి

• ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు

నవతెలంగాణ - మల్దకల్



మండలకేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కళాకారులను ఆదుకునేందుకు నూతనంగా శ్రీ గిరిశాచల యోగేశ్వర కళాకారుల సమితి ఆవిర్భవించిందని మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు అన్నారు. గురువారం తిమ్మప్ప స్వామి దేవాలయ ఆవరణలో శ్రీగిరిశాచల యోగేశ్వర కళాకారుల సమితి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ప్రసాదాచారి, ఉపాధ్యక్షులుగా గొల్ల సోమన్న, ప్రధాన కార్యదర్శిగా కురువ తిమ్మప్ప, సంయుక్త కార్యదర్శిగా కురువ ఆంజనేయులు, కోశాధికారిగా గోవిందగౌడ్, కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీరామ్‌రెడ్డి, కమ్మరి మురళిదరాచారి, కే రఘు, గొల్ల వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. కళాకారులలో దాగి ఉన్న కళను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఇతర దేవాలయ, ధర్మాదాయ శాఖల సహాయ సహకారాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అంగీక రించారు. గిరిశాచల క్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదని భాగవత రామాయణాలకు ఎంత ప్రసిద్ధి చెందిందో మల్దకల్ దేవాలయానికి కూడా అంతే చరిత్ర ఉందని ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతమతాలకు చెందిన స్వామీజీలు, వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సంపూర్ణ సహాయ, సహకా రాలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మధుసూదనాచారి , రమేష్ , చంద్రశేఖర రావు, సలహాదారులు రామలింగయ్య, రాఘవేంద్ర చారి, మధుసూదన్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదామి శ్రీనివాసులు , మనసాని నాగరాజు , పద్మా రెడ్డి , వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసప్ప భౌతికకాయానికి నివాళి



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రానికి చెందిన గుడిసె నరసప్ప అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ ఎస్ జిల్లా నాయకులు బసు హన్మంతునాయుడు ఆయన స్వగృహానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన వెంట మోనేష్, శ్రీరాములు, వెంకటేష్ నాయుడు, నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ మాజ్, కామేష్ తదితరులు ఉన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

• పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి కే ఎస్ యోగేందర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమగ్ర శిక్ష అభియాన్, కేజీబీవీల లో పనిచేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బంది క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు అన్నీ కల్పించాలని పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి కే ఎస్ యోగేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెలో భాగంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదహారేళ్లుగా కేజీబీవీ లలో, ఎమ్మార్సీలలో కాంట్రాక్టు విధానంలో పని చేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నారని వారి శ్రమకు తగిన ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

